ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:29.11..2024 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాజీపేటలో ఏర్పాటు చేసిన వ్యాగన్ వర్క్‌షాప్ లో రైల్ ఇంజన్లు .. కోచ్ లు ...వ్యాగన్లు నిర్మాణం చేపడుతున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.
2. దేశంలో 21 లక్షల ఎకరాల ఆఫ్‌షోర్ మినరల్ సామర్థ్యాన్ని కనుగొన్నామని... దీని ద్వారా వికసిత్ భారత్ దిశగా మైనింగ్ రంగం పురోగతి సాధిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు.
3. BRS పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.
4. రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి.

-----------------------------------

**KAZIPET RLY COACH FACTORY LEAD**

కాజీపేటలో ఏర్పాటు చేసిన వ్యాగన్ పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ లో రైల్ ఇంజన్లు కోచ్ లు వ్యాగన్లు తయారు చేయనున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఆయన నిన్న ఢిల్లీలో మాట్లాడుతూ.....మూడేళ్ల క్రితమే ఈ విషయం ప్రకటించామని పేర్కొన్నారు. కాగా...... కేంద్ర హోంశాఖ

కార్యదర్శి గోవింద్‌మోహన్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లో పేర్కొన్న అంశాలు తెలంగాణలో ఎంతవరకు అమలయ్యాయన్న అంశంపై నిన్న సమీక్ష జరిగింది. ఇందులో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశం ఇంకా పెండింగ్‌లో ఉందని చెప్పినప్పుడు....... రైల్వేబోర్డు అధికారులు స్పందించి ఆ దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

**DESK**

----------------------

**KONDA SUREKHA KAZIPET COACH FACTORY**

రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను సాధించుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఆమె నిన్న వరంగల్‌లో విలేకరులతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగానే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో భాగమైన తయారీ యూనిట్‌ను కేంద్రం మంజూరు చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, విభజన చట్టాల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రానికి రెండు సార్లు లేఖ రాశారని మంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ యూనిట్, రైల్వే డివిజన్ ఏర్పాటుతో ఉమ్మడి జిల్లాతో పాటు, రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

**DESK**

--------------------------

**KISHAN REDDY ON MINES**

దేశంలో 21 లక్షల ఎకరాల ఆఫ్‌షోర్ మినరల్ సామర్థ్యాన్ని కనుగొన్నామని... దీని ద్వారా వికసిత్ భారత్ దిశగా మైనింగ్ రంగం పురోగతి సాధిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు. ఆయన నిన్న ఢిల్లీలో జరిగిన ఆఫ్‌షోర్ ఏరియా మినరల్ బ్లాకుల వేలం కార్యక్రమంలో మాట్లాడుతూ..... ఖనిజ బ్లాకులను కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా వేలం వేయడం వల్ల రాష్ట్రాల ఆదాయం గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఈ రంగంలో రాష్ట్రాల ఆదాయం గతంలో కంటే నాలుగు రెట్లు వృద్ధి చెందిందని చెప్పారు. మన దేశంలో మొట్ట మొదటి సారిగా నిన్న ఆఫ్‌షోర్ ఏరియా మినరల్ బ్లాకుల వేలం నిర్వహించారు. ప్రపంచంలో చాలా తక్కువ దేశాలు ఆఫ్‌షోర్ మైనింగ్‌లో పనిచేస్తున్నాయని ఇక నుంచి భారతదేశం కూడా ఈ జాబితాలో చేరనుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం పునరుత్పాదక ఇంధన పరికరాలు, విద్యుత్తు వాహనాలకు డిమాండ్ పెరిగింది. దాంతోపాటు లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర సంక్లిష్ట ఖనిజాలకూ డిమాండ్ పెరగనుంది'' అని కిషన్ రెడ్డి చెప్పారు.

**DESK**

---------------------------

**PARLAMENT ADJOURNED**

పార్లమెంట్ ఉభయ సభలు వరసగా నాలుగోరోజు వాయిదా పడ్డాయి. రాజ్యసభ రోజంతా వాయిదా వేయగా, ఒక ప్రముఖ వ్యాపార సంస్థకు వ్యతిరేకంగా లంచం ఆరోపణలతో పాటు పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేయటంతో లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు, ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై ఆరోపణలు, ఇతర అంశాలపై

లంచం ఆరోపణలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఇచ్చిన వాయిదా నోటీసులను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు.
లోక్‌సభలో సభ సమావేశం కాగానే కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు నినాదాలు చేయడం ప్రారంభించారు. గందరగోళం మధ్య, స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ సభ లో విపక్ష సభ్యులు ఆందోళన చేస్తుండటంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. డిసెంబర్ 2వ తేదీన పార్లమెంట్ తిరిగి సమావేశం అవుతాయి.

**NSD**

------------------------------

**ASFBD TIGER ATTACK DIED**

ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో ఒక యువతి మృతి చెందింది. జిల్లాలోని కాగజ్ నగర్ మండలం నజురుల్ నగర్ గ్రామం కు చెందిన వివాహిత మహిళ ఈరోజు ఉదయం పనులు చేసుకునేందుకు పత్తి చేనుకు వెళ్లగా అక్కడ పులి ఆమె పై దాడి చేసింది. దాడిలో మహిళ అక్కడికక్కడే మరణించింది. మృతదేహంతో కుటుంబ సభ్యులు కాగజ్ నగర్ అటవీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు.

**PTC ASFBD**

--------------------------------

**HONOUR RUN**

వచ్చే నెల 8 న హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ వద్ద నిర్వహించే ఆనర్-రన్ లో పాల్గొనాల్సిందిగా దక్షిణ కమాండ్ తరఫున సికింద్రాబాద్ సైనిక స్థావరం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. మాతృ దేశానికి నిస్వార్థ సేవలందించి, ఎన్నో త్యాగాలు చేసిన వీర వెటరన్లకు సెల్యూట్ చేసేందుకు, సైనికులతో కలసి ఈ ఆనర్ పరుగులో

పాల్గొనటానికి ముందుకు రావాలని సైనికాధికారులు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఏటా డిసెంబరులో నిర్వహించే ఈ 'రన్ ఫర్ వెటరన్స్-రన్ విత్ సోల్జర్స్' కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంది. 4, 5 కిలోమీటర్లు, 12.5 కిలో మీటర్ల దూరానికి ఈ పరుగు జరుగుతుంది.

**MSL**

---------------------------

**BRS DEEKSHA DIWAS**

BRS పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పార్టీ అధ్యక్షుడు కే. చంద్ర శేఖర రావు 2009 నవంబర్ 29 న చేపట్టిన నిరాహార దీక్షను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. . తెలంగాణ భవన్‌లో ఈరోజు సాయంత్రం జరిగే దీక్షాదివస్‌లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు.... మాజీ మంత్రి హరీశ్‌రావు తో పాటు ఇతర నాయకులు పాల్గొంటారు.

**DESK**

----------------------------

**COLD WAVES**

రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. అనేక ప్రాంతాల్లో గత పది రోజులుగా 12 డిగ్రీల ఉష్ణో గ్రతలు నమోదవుతున్నాయి. గత ఏడాది డిసెంబర్ లో 3.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల 15 డిగ్రీల సెల్సియస్, అంతకంటే తక్కువ ఉష్ణోగ్రతలు

నమోదు అవుతున్నట్లు  వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం పొగ మంచు కురుస్తుండటంతో.. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడిచిన 24 గంటల్లో  మల్కాజ్‌గిరిలో 13.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలునమోదు  అయ్యింది. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.  ఈ జిల్లాల్లో రాబోయే మూడు, నాలుగు రోజుల్లో  కనిష్ట ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని......ప్రజలు  తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.  మరో వైపు రాగల వారంరోజుల్లో రాష్ట్రంలో అక్కడ క్కడా తేలికపాటి నుండి  ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ఆసిఫాబాద్ జిల్లాలో గత వారం రోజుల నుండి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని సిర్పూర్ యు లో 8.1 డిగ్రీ ల ఉష్ణోగ్రత నమోదు కాగా, గిన్నెదరిలో 9.2, కెరమెరిలో 11, ఆసిఫాబాద్, జైనూర్లలో 12.4° అత్యంత ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.  పెంబి మండలంలో రాత్రికి 10 డిగ్రీలు, బాసరలో 11 డిగ్రీలు, లక్ష్మణ చందా లోకేశ్వరం

మండలాల్లో 12 డిగ్రీలు, నిర్మల్, దిలావర్పూర్ సారంగాపూర్, సోన్ మండలాల్లో 13 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి

సంగారెడ్డి జిల్లాలో రికార్డు స్థాయిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. జిల్లాలోని న్యాలాకల్ మండలంలో అత్యల్పంగా 7.9 డిగ్రీల ఆత్యల్ప ఉష్ణోగ్రత నమోదు కాగా, గుమ్మడిదల 9.2, కోహిర్ 9.2 , సంగారెడ్డి పట్టణంలో 13 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.

రాజన్న సిరిసిల్ల జిల్లా లో చలి తీవ్రత పెరిగింది. గత వారం రోజులుగా జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు 10.3 డిగ్రీల నుంచి 11.2 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. రోజురోజుకు జిల్లాలో ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో వాతావరణశాఖ జిల్లా ను ఎల్లోఅలర్ట్ జోన్ గా ప్రకటించింది. జిల్లాలోని పలు పట్టణాల్లో చలితీవ్రత పెరగటంతో జన సంచారం తగ్గి నిర్మానుష్యంగా _మారుతున్నాయి. చలితీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

**PRC'S/DESK**

------------------------

**SRIDHAR BABU ON PLASTIC WASTE**

ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేసే స్టార్టప్ సంస్థ 200 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో భారీ విస్తరణకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. పటాన్చెరు పరిధిలోని పాశమైలారం వద్దనున్న ఇండస్ట్రియల్ ఏరియాలో ఇప్పటికే ఆ సంస్థ ఏటా 15 వేల టన్నుల ప్లాస్టిక్వ్యర్థాలను రీసైకిల్చేస్తోందని ఆయన చెప్పారు. దానిని మరో 45 వేల టన్నుల సామర్థ్యానికి విస్తరించేందుకు సంస్థ ముందుకొచ్చిందని మంత్రి వివరించారు. సంస్థ కు చెందిన

ప్రతినిధులు నిన్న  మంత్రి శ్రీధర్బాబుతో సచివాలయంల  సమావేశమయి సంస్థ విస్తరణ విషయమై చర్చించారు.

**DESK**

------------------------